క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణ సీఐగా భాస్కర్, యాదగిరిగుట్ట రూరల్ సీఐగా శంకర్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల యాదగిరిగుట్ట పట్టణ సీఐ రమేష్ భువనగిరికి బదిలీ కాగా.. సీపీ కార్యాలయంలో సీఐ సెల్‌లో విధులు నిర్వహిస్తున్న భాస్కర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. యాదగిరిగుట్ట రూరల్ సీఐగా పని చేస్తున్న కొండల్‌రావు ఆలేరు ఎస్‌హెచ్‌ఓగా వెళ్లారు. సీపీ కార్యాలయంలో వెయిటింగ్ లిస్టులో ఉన్న ఎం.శంకర్ గౌడ్ యాదగిరిగుట్ట రూరల్ సీఐగా వచ్చారు.
ఆలేరురూరల్: ఆలేరు పోలీస్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్(ఎస్‌ఎచ్‌ఓ)గా కొండల్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్సై రజనీకర్ ఆయనకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.

బీమా చెక్కు పంపిణీ

అడ్డగూడూరు: ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన గుడిపాటి విజయ కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతిచెందింది. ఆమెకు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బుధవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, సత్యం గౌడ్, జనార్దన్‌రెడ్డి, జగన్, బాబుమహాజన్, దావిద్ కిరణ్ మహేష్ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

రామన్నపేట: ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకుని రామన్నపేట పంచాయతీ కార్మికులు బుధవారం పంచాయతీ కార్యదర్శి ఖదీర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. వారిలో నకిరేకంటి రాము, బొడ్డు రమేష్, కాడె యాదయ్య, మొలకలపల్లి జయమ్మ, నకిరేకంటి వసంత, గాదె భారతమ్మ, నకిరేకంటి ప్రమీల, గాదె మంగమ్మ, నకిరేకంటి ప్రమీల, జోగు లక్ష్మీ, నరసింహ, పృథ్వీ పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

బొమ్మలరామారం: ఈ నెల 20న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు కోరారు. బుధవారం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్‌కు అందజేశారు. ఆయన వెంట సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, బాల్‌రాజ్, ఐలయ్య, కోటేష్, నర్సింహ, హేమలత, లక్ష్మమ్మ, బాలయ్య ఉన్నారు.

లోటస్ టెంపుల్‌లో బీర్ల ఐలయ్య పూజలు

యాదగిరిగుట్ట: వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని లోటస్ టెంపుల్‌లో బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆయనకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

మోటకొండూర్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మోటకొండూర్ మండలంలోని మేడికుంటపల్లిలో గ్రామ దేవతల పండుగల సందర్భంగా గ్రామ దేవతలను వేర్వేరుగా దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన హైదరాబాద్ మల్లాపురం కార్పొరేటర్, పన్నాల దేవేందర్ రెడ్డి, నాచారం కార్పొరేటర్ సాయి జెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ గంధం నాగేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ పన్నాల బాయమ్మ, మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, భూమండ్ల శ్రీశైలం, నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా హార్డికర్ జయంతి

భువనగిరిటౌన్ : సేవాదళ్ వ్యవస్థాపకుడు ఎన్ఎస్ హార్డికర్ జయంతిని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బర్రె జహంగీర్, తాడూరు నరసింహ, ఎండీ కౌసర్, శ్రీనివాస్, దేవరకొండ నరసింహ చారి, మరుకుల శ్రీనివాస్ ఉన్నారు.
భువనగిరి: భువనగిరి పట్టణంలో బుధవారం సేవాదళ్ వ్యవస్థాపకుడు ఎన్ఎస్ హార్డికర్ జయంతిని కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ పిట్టల బాలరాజు, జిల్లా అధ్యక్షుడు రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహ, మాజీ కౌన్సిలర్ నర్సింహ, నర్సింహాచారి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు శిక్షణ

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులకు యుద్ధ ప్రమాద సమయాల్లో తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కళాశాల ఆవరణలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రమాద సమయాల్లో సామాన్య ప్రజల రక్షణ, గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించే అంశాలపై కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్ వివరించారు.

రావి ఆకులపై అద్భుత చిత్రాలు


కళ్లెం ధనోజ

రామన్నపేట: మండల కేంద్రానికి చెందిన అతిథి అధ్యాపకురాలు కళ్లెం ధనోజ రావి ఆకులపై చిత్రాలను అద్భుతంగా గీస్తూ లీఫ్ ఆర్టిస్ట్‌గా రాణిస్తోంది. ఇప్పటికే వందలాది చిత్రాలను గీసిన ధనోజ తన కళా నైపుణ్యంతో ఆకట్టుకుంటుంది. పీజీ పూర్తి చేసిన ధనోజ ప్రస్తుతం నల్లగొండ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకురాలిగా పని చేస్తోంది. ఇప్పటివరకు వందల సంఖ్యలో మహనీయులు, జాతీయ, అంతర్జాతీయ నాయకులు, దేవతామూర్తులు బొమ్మలు గీసింది.







నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర నాయుడు బుధవారం తెలిపారు. హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీలకు రానున్న సుందరీమణులు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుంటున్న నేపథ్యంలో పట్టణంలో ప్రధాన రహదారికి ఇరువైపులా విద్యుత్ స్తంభాలకు రంగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మెయిన్ రోడ్డు, పాదాల నుంచి గుండ్లపల్లి వరకు, మార్కెట్ యార్డుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించరూ..

- వర్షాలు వస్తే గుండాల-నూనెగూడెం గ్రామాలకు రాకపోకలు బంద్
- బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వేడుకోలు


గుండాల-నూనెగూడెం గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై ఉన్న కల్వర్టు

గుండాల : గుండాల- నూనెగూడెం గ్రామాల బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి లేక రెండు గ్రామాల ప్రజలు, రైతులు అవస్థలు పడుతున్నారు. బిక్కేరు వాగుపై కల్వర్టు మాత్రమే ఉండటంతో భారీ వర్షాలు వచ్చినప్పుడు నీటి ఉధృతి తీవ్రంగా ఉంటుంది. దీంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. గుండాల గ్రామ రైతులు తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి మూగ జీవాలను చూసుకోవాలంటే 20కి.మీ. దూరం నుంచి బావుల వద్దకు వెళ్లాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. గత సంవత్సరం భారీ వర్షాలు పడటంతో కల్వర్టు ఖానాల్లో చెత్త, కంప తట్టుకొని నీటి ప్రవాహానికి కల్వర్టుకు ఆనుకొని వేసిన సీసీ రోడ్డు, బీటీ రోడ్డు కొట్టుకుపోయి వారం రోజులు రాకపోకలు నిలిచాయి. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు ఎటూ వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని గుండాల, నూనెగూడెం గ్రామస్తులు అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నాలు చేశారు. వర్షకాలం ప్రారంభం కాక ముందే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బిక్కేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రాకపోకలు నిలిచిపోతాయి



గుండాల-నూనెగూడెం గ్రామాల మధ్యనున్న బిక్కేరు వాగుపై హై లెవల్ బ్రిడ్జి లేక వర్షకాలంలో కల్వర్టు పైనుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లలేక పోతున్నారు. దీంతో రెండు గ్రామాలకు రాక పోకలు నిలిచిపోతున్నాయి.
– అండెం కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్, నూనెగూడెం

బావుల వద్దకు వెళ్లలేకపోతున్నాం



వర్షాలు వచ్చినప్పుడు మాసాన్‌పల్లి, గంగాపురం చెరువులు అలుగు పోస్తే కల్వర్టు పై నుండే నీరు ప్రవహిస్తుంది. దీంతో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లలేక పోతున్నాం. సుమారు 25కి.మీ. దూరం నుంచి తిరిగి వెళ్లాల్సి వస్తుంది.
– మాదరబోయిన శ్రీనివాస్, రైతు, గుండాల

20న దేశవ్యాప్త సమ్మె


మాట్లాడుతున్న ఎండీ ఇమ్రాన్

భూదాన్‌పోచంపల్లి: ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ కోరారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో అఖిలపక్షాల కార్మిక సంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికహక్కుల చట్టాలను కాలరాస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చేరాల లింగయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట రాంచంద్రారెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శి జి. వెంకటేశ్, సీపీఐ మండల కార్యదర్శి గోడ్ల భూషన్, గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బ యాదయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, వడ్డేపల్లి యాదగిరి, రజనీకాంత్, ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు సత్తయ్య, నాయకులు బాలరాజు, ప్రేమ్‌కుమార్, మల్లేశ్, ధనుంజయ్య, లింగస్వామి, రమేశ్ పాల్గొన్నారు.

1104 యూనియన్ గుండాల సెక్షన్ లీడర్‌గా శేఖర్

గుండాల : మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో 1104 యూనియన్ సెక్షన్ లీడర్‌గా గుండాల మండలంలోని మరిపడగ గ్రామానికి చెందిన అనంతుల శేఖర్ బుధవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడం యాదగిరి, జిల్లా జనరల్ సెక్రెటరీ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికులను జేఎల్‌ఎంలుగా గుర్తించేంత వరకు 1104 యూనియన్ యాజమాన్యంతో పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు షకీల్, కార్యదర్శి రమేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, అదనపు కార్యదర్శులు గోపాల్, బాబు గౌడ, పరమేశ్వర్‌రెడ్డి, గొడిశాల వెంకన్న, గొడిశాల నర్సయ్య, బాలెంల దుర్గయ్య, కాటం శ్రీనివాస్, ఉపేంద్రాచారి, రామచంద్రయ్య, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఖాజా, బీరప్ప, సురేష్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

పాకిస్తాన్‌కు సరైన గుణపాఠం చెప్పాలి


రాజాపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

రాజాపేట: ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా బుధవారం రాజాపేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మేకల రమేష్, మాజీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శంకర్, నాయకులు గాండ్ల నర్సింగరావు, శేఖర్‌రెడ్డి, వినోద్, సురేష్, సంపత్, శ్రీధర్ పాల్గొన్నారు.
చౌటుప్పల్ : భవిష్యత్‌లో భారత్‌వైపు కన్నెత్తి కూడా చూడకుండా పాకిస్తాన్‌కు సరైన గుణపాఠం చెప్పాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ కోరారు. ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ దాడి చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో చౌటుప్పల్‌లో బాణాసంచా కాల్చారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాకిస్తాన్ పతాకాన్ని దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, వెంకటేశం, బత్తుల జంగయ్య, చినుకని మల్లేష్, మునగాల తిరుపతిరెడ్డి, మన్నె ప్రతాపరెడ్డి, బుచ్చయ్య పాల్గొన్నారు.
అడ్డగూడూరు: భారత దేశంలో నివసిస్తున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను, అక్రమ వలసదారులను గుర్తించి తరిమికొట్టాలని బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు అన్నారు. అడ్డగూడూరులో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావుకు వినతిపత్రం అందజేశారు. భారత జవాన్లు ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కో కన్వీనర్ కురాకులు వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ కార్యదర్శి లింగాల శ్యాంసుందర్ రెడ్డి, ఇమ్మానియేలు, పూలపెల్లి కృష్ణారెడ్డి, నవీన్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి


మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త రాజయ్య

భూదాన్‌పోచంపల్లి: రైతులు పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రాజయ్య, డాక్టర్ మల్లయ్య అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి మండలం పిలాయిపల్లిలోని రైతువేదిక భవనంలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూసీ పరీవాహకంలో అనువైన ఆర్‌ఎన్‌ఆర్ 28361, కేపీఎస్ 2874, ఆర్‌ఎన్‌ఆర్ 11718, కేపీఎస్ 6251 రకాలకు చెందిన నూతన వరివంగడాలను వేయాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువులను విరివిరిగా వాడాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అందెల లింగంయాదవ్, డైరెక్టర్ శ్రీశైలం, మండల వ్యవసాయాధికారిణి శైలజ, వ్యవసాయ విస్తరణాధికారి క్రాంతి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి
రామన్నపేట: ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం రామన్నపేట మండలంలోని సర్నేనిగూడెంలో జరిగిన బొడ్రాయి, పెద్దమ్మతల్లి, రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నర్ర నర్సింహ, మాజీ ఉప సర్పంచ్ మల్లెబోయిన శోభన్‌బాబు ఉన్నారు.

గంగాభవాని దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం
రామన్నపేట: మండలంలోని పల్లివాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగాభవాని దేవాలయంలో ప్రతిష్టాపన మహోత్సవాలు రెండవరోజు కొనసాగాయి. బుధవారం గణపతి, నవగ్రహ పూజ అనంతరం కలశస్థాపన చేశారు. వేడుకల్లో అర్చకులు వెంకటేశ్వరశాస్త్రి, ధనుంజయశాస్త్రి ఆలయ చైర్మన్ దూదిమెట్ల సైదులు, పెద్దగొల్ల దండిగ పరమేష్, సారిగొల్ల పావిరాల అంజయ్య, కల్లూరి నాగేష్, దండిగ పాండు, బైకాని నర్సింహ, పోశబోయిన ఐలయ్య, దండిగ నాగరాజు పాల్గొన్నారు.

బూత్ కమిటీలు పటిష్టం చేయాలి
మోత్కూరు : బూత్ కమిటీలు పటిష్టం చేసినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని బీజేపీ సంఘటన సంరచన కార్యక్రమ ఇన్‌చార్జ్ బండపల్లి శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్ అన్నారు. బుధవారం మోత్కూరులో శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి బూత్ కమిటీలు పూర్తి స్థాయిలో పటిష్టం చేయాలన్నారు. పట్టణ అధ్యక్షుడు చాడ మంజుల అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, జిల్లా నాయకులు కొణతం నాగార్జునరెడ్డి, గౌరు శ్రీనివాస్, దొంతి నర్సింహారెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా వెంకటేశ్వరస్వామి కల్యాణం
వలిగొండ : మండలంలోని వెలువర్తిలో ఉన్న శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గంజి అశోక్, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి
మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పెద్దచెరువు కట్ట బీటీ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని మోత్కూరు డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్ బయ్యని రాజు కోరారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తిరుమలగిరి, సూర్యాపేట, తొర్రూరుకు వెళ్లే ప్రధాన బస్సు రహదారి అని, రోడ్డుపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

క్రీడాపోటీలు సద్వినియోగం చేసుకోవాలి
ఆలేరురూరల్: వేసవి క్రీడాపోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుల వేణుగోపాల్ కోరారు. బుధవారం ఆలేరు మండలంలోని కొలనుపాక జెడ్పీహైస్కూల్‌లో ఫిజికల్ డైరెక్టర్ మాదాని జోసెఫ్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగుల శ్రీనివాస్, మోత్కూరి ఐలయ్య, పీడీ శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ మాత జయంతి


చౌటుప్పల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

భువనగిరి: పట్టణంలోని స్వర్ణగిరి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో బుధవారం శ్రీ వాసవీ మాత కన్యక పరమేశ్వరి అమ్మవారి జయంతి నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా అమ్మవారికి కలశాభిషేకం జరిపించారు. అదేవిధంగా పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ వాసవి మాత కన్యక పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు నిర్వహించారు. పూజారి నరేంద్ర శర్మ, తివారీల ఆధ్వర్యంలో అమ్మవార్లకు కుంకుమార్చన, వడిబియ్యం, మంగళహారతులు జరిపించారు. అనంతరం అమ్మవారికి చీరలు సమర్పించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి కరుణాకర్, రీజియన్ చైర్మన్ రవీందర్, జోన్ చైర్మన్ సోమన్న, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, చీకటిమల్ల రాములు పాల్గొన్నారు.
చౌటుప్పల్ : శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో కాంసెట్టి చంద్రశేఖర్, కామిశెట్టి శైలజ, దాచేపల్లి ప్రకాష్, ఉప్పల కృష్ణ, కేదరినాథ్, గజ్జెల భాస్కర్, వీరమళ్ల సూర్యనారాయణ, ఈశ్వర్, సత్యనారాయణ, అశోక్, నాగమణి, దీపిక, శ్రీదేవి, శైలజ, రమాదేవి, లక్ష్మి, శోభ, నిఖిత, వాణి పాల్గొన్నారు.
సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో వాసవి మాత దేవాలయంలో బుధవారం కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. గణపతి పూజ, అంజనేయస్వామికి అభిషేకం, రుద్రాభిషేకం చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకమార్చన నిర్వహించారు.
వలిగొండ : శ్రీ వాసవి మాతా జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని పెద్దమ్మ, సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో జిల్లా, మండల ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారికి మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళా సభ్యులు పాల్గొన్నారు.

హరిప్రసాద్‌కు దళిత రత్న

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణానికి చెందిన దర్గాయి హరిప్రసాద్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రీతం ఆయనకు అవార్డు అందజేశారు.

ఇబ్బందులు కలగనీయొద్దు

తుర్కపల్లి : రైతులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ దేశ్యానాయక్ సూచించారు. తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు వెంకటాపురం, వాసాలమర్రి, పెద్దతండా, ములకలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పరిశీలించారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఎర్రవెల్లి నవీన్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా తొంట అబ్బులు, ప్రధాన కార్యదర్శిగా జోగు భానుప్రసాద్, సహాయ కార్యదర్శిగా బందెల నర్సయ్య, కోశాధికారిగా బోడ శేఖర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎర్రవెల్లి నరేష్, గౌరవ అధ్యక్షుడిగా ముత్తయ్య, గౌరవ సలహాదారుడిగా నరేష్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన ఫ్రెండ్స్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ కమిటీ మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. అసోసియేషన్ సహకారంతో రూ.87 వేల ఆర్థిక సాయాన్ని అంజిరెడ్డి కుమార్తె హర్షిత పేరున బ్యాంక్‌లో డిపాజిట్ చేసి బాండ్‌ను ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కొండూరు బాలరాజు, గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ప్రధాన కార్యదర్శి గంజి చండీప్రసాద్, సభ్యులు కుంభం వెంకటపాపిరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, రవీంద్ర పాల్గొన్నారు.
మోత్కూరు : మోత్కూరు పోలీస్‌స్టేషన్‌లో స్వీపర్‌గా పని చేస్తున్న ఇట్టబోయిన మంగమ్మ భర్త లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మోత్కూరు పోలీస్ స్టేషన్ నుంచి రూ.42 వేల ఆర్థికసాయాన్ని మృతుడి భార్య మంగమ్మకు బుధవారం ఎస్ఐ నాగరాజు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ కల్యాణం


వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మ కల్యాణానికి హాజరైన భక్తులు

భువనగిరి: పట్టణంలోని నల్లగొండ చౌరస్తా వద్ద ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి- గోవిందమ్మ కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం కలశస్థాపన, గణపతి పూజ, సహస్రనామ పూజ, మధ్యాహ్నం స్వామి వార్ల కల్యాణ మహోత్సవం జరిపించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఆలయ పూజారి తుమ్మోజు బ్రహ్మాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నరేంద్రచారి, కొల్లోజు సతీష్, ప్రతాప్ చారి, సుదర్శన్ చారి, ఉపేంద్రచారి, దేవరకొండ నర్సింహాచారి, గోవర్ధన్ పాల్గొన్నారు.

16, 17న కలెక్టరేట్ ముట్టడి

అడ్డగూడూరు: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 16, 17వ తేదీల్లో చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ కోరారు. బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గజెల్లి యాదగిరి, కంబాల బద్రి, పనుమటి సైదులు, నాగయ్య, అనిల్ పాల్గొన్నారు.
కరపత్రాల ఆవిష్కరణ
గుండాల : దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో ఈ నెల 16, 17న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం గుండాలలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, సంఘం మండల అధ్యక్షుడు చేకూరి నర్సింహ, గౌలుసుల కవిత, వెంకటేష్, అయిలయ్య, బుచ్చమ్మ, ఉప్పమ్మ పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి


మాట్లాడుతున్న ఈడీ శ్యాంసుందర్

రామన్నపేట: రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంక్ మేనేజర్లు సమన్వయంతో పని చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, బీసీ మైనార్టీ సంక్షేమ జిల్లా అధికారి యాదయ్య అన్నారు. బుధవారం రామన్నపేటలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన బ్లాక్ స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో వారు మాట్లాడారు. పదో తేదీలోగా తాత్కాలిక లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణ, వంశీ, ఎంపీడీఓలు బి.యాకుబ్‌నాయక్, సందీప్‌కుమార్, జితేందర్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.
మోత్కూరులో..
మోత్కూరు : రాజీవ్ యువ వికాసం పథకం అమలులో లబ్ధిదారుల ఎంపికను అధికారులు సమన్వయంతో చేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ అన్నారు. బుధవారం మోత్కూరులోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మోత్కూరు, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, గుండాల మండలాల స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యామ్‌సుందర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పి.యాదయ్య, ఎంపీడీఓలు డి.బాలాజీ, శంకరయ్య, రాములునాయక్, దేవేందర్‌రావు, మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్, బ్రాంచి మేనేజర్‌లు వంశీ, డీఆర్‌డీఏ డీపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం


తమకు విద్యనేర్పిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం చిన్నకొండూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002–03 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యనేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో బత్తుల నవనీత, ఎలకరాజు సరిత, సువర్ణ, లావణ్య, ధన లక్ష్మి, సబిత, సునిత, జ్యోతి, విజయలక్ష్మి, ఇందిర, వరలక్ష్మి, మమత, శంకర్, స్వామి పాల్గొన్నారు.